నమస్తే డే కార్యక్రమం.

-ఒక మార్పు అభివృద్ధికి మలుపు.
-మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా బుధవారం నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈకేవైసీ చేయించారు అలాగే పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్) గురించి అవగాహన కల్పించడం తోపాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలిపారు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దాని వల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ సానిటరీ జవాన్లు పారిశుద్ధ్య కార్మికులు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు

తల్లి తండ్రులను ఇంట్లోంచి గెంటేసిన కొడుకు.

ఆర్డీవోకు ఫిర్యాదు.

జగిత్యాల జులై 16 (వుదయం ప్రతినిధి) కొడుకు కోడలు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని మల్యాల మండల కేంద్రానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కాలికంటి పెద్ద సాయిలు బుచ్చమ్మలు సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు కొడుకు శ్రీనివాస్ తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టాడని పోషణ వైద్య ఖర్చులు ఇవ్వడం లేదని కొడుకు శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని లేని తీరుకు జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు ఫిర్యాదు మేరకు ఆ కొడుకుపై వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి) సెక్షన్ 4(1) సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు ఆదేశించారు ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత రెడ్డి ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు దిండిగాల విఠల్ దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ.

-విద్య బోర్డు రాష్ట్ర పరిశీలకులు ఉడిత్యాల రమణ రావు

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్య బోర్డు రాష్ట్ర పరిశీలకులు ఉడిత్యాల రమణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా వారి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు ఈ సంభాషణలో విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క భవిష్యత్తు బాగుండాలంటే చదువును నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు కళాశాలలోని వరినరాలను అధ్యాపకుల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అండ్ నోడల్ ఆఫీసర్ బి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ తరగతులను వినియోగించుకోవాలని క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని సూచించారు

ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

-ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది..
-టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు

మెట్ పల్లి జూలై 16 (వుదయం విలేఖరి) ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 21 లక్షల 93 వేల రూపాయల విలువ గల 42 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం సుజిత్ రావు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మెట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యండి షాకీర్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్ ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుంటాల వికాస్ వెంకట గిరి మామిడి రాజశేఖర్ రెడ్డి జాఫర్ ఇప్పపెల్లి గణేష్ జిందం ప్రకాష్ ముద్దం ప్రశాంత్ కోరే రాజ్ కుమార్ మజ్జు సమీర్ సర్కార్ ఎట్టెం మల్లేష్ దామ రాజేష్ మొగిలి రాజేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

హంగర్ రిలీఫ్ కార్యక్రమం అన్నదాన సేవ.

-లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల.

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) లయన్స్ ఇంటర్నేషనల్ ప్రధాన లక్ష్యాలతో ఒకటైన హంగా రిలీఫ్ యాక్టివిటీలో భాగంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో స్థానిక కోటిన బదులుగా దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి సేవా కార్యక్రమంలో సుమారు 200 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు సాత్వికంగా శ్రద్ధతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి సెక్రటరీ లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ లయన్ గుంటుక చంద్రప్రకాష్ (ఎస్ వి డి సి) గుంటుక సురేష్ బాబు (ఆర్ సి) పి ఆర్ సి లు ఆడెపు మధు అల్లాడి ప్రవీణ్ ఉషా కిరణ్ పోతాని ప్రవీణ్ పి జెడ్ సి మంచాల జగన్ కుందారపు మహేందర్ కళ్లెం గంగారెడ్డి పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి డాక్టర్ కటుకం జగదీశ్వర్ క్లబ్ సభ్యులు పలువురు భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళ.

-ఒక మార్పు అభివృద్ధికి మలుపు.

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ సూచనతో బుధవారం కోరుట్ల మున్సిపాలిటీ లోని స్వసక్తి మహిళా భవన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించారు ఇందులో మెప్మా ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి తినుబండారాలు ఇతర పదార్థాలను స్టాల్స్ లా ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త హానికార చెత్త ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ శ్రీరాం గౌడ్ సి ఓ లు సంధ్య గంగారాణి మెప్మా సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పించిన ఆరెకటిక సంఘం మహిళలు

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అరెకటిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాలక్ష్మి అమ్మవారికి మహిళలు బోనాలను డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు .

-వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

జులై 16 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన డ్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. డ్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన డ్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ద్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి ఆ జాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మరణానికి కారణం.

-నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష 11 వేల రూపాయల జరిమానా.
-కీలకతీర్పును వెలువరించిన ఫస్ట్ ఎడిషన్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జ్ నారాయణ
-మద్యం సేవించి వాహనం నడపడానికి తీవ్రంగా పరిగణిస్తాం.
-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల జూలై 16 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కూనారం సునీల్ తేదీ 13 6 2022 న సాయంత్రం అతని స్నేహితుడు పల్లికొండ రోహిత్ ప్రవీణ్ తో కలిసి పని నిమిత్తం ధర్మపురి మండలం దోనూరు గ్రామానికి ఏపీ 01 ఏహెచ్ 4346 అనే బైక్ పై వచ్చి పని ముగించుకుని వెళ్లే క్రమంలో పల్లికొండ రోహిత్ అతిగా మద్యం సేవించి తన స్నేహితులు వద్దన్న వినకుండా వారిని బైక్ పై ఎక్కించుకొని అజాగ్రత్తగా బైక్ నడపడం వల్ల దోనూరు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కింద పడగ మధ్యలో కూర్చున్న సునీల్ అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయమే అక్కడికక్కడ మరణించాడు ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి సబిన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నిందితునిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం తన వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి ఎన్ నారాయణ నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష 11వేల రూపాయల జరిమానా ఈ సంఘటన జరిగినప్పుడు నిందితుడు రోహిత్ కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు వాహన యజమాని పల్లికొండ మల్లేశంకు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు మద్యం సేవించి వాహనం నడపడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఎస్పీ తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్యల వల్ల మీరే కాకుండా అవతలి వారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు ఇట్టి కేసును పగడ్బందీగా విచారణ జరిపి సాక్ష దారాలను సాక్షులను తగు రీతిలో కోర్టులో ప్రవేశపెట్టి ఇట్టి శిక్ష పడటానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ సి ఎం ఎస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్ లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యం.

-ఉద్యోగుల అవగాహన సమావేశం.
-విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఇ సుదర్శనం

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) విద్యుత్ ప్రమాదాల నివారణ ప్రజల ప్రాణాల పరిరక్షణే లక్ష్యంగా మెరుగైన విద్యుత్ అందించేలా పునరంకితమై పని చేద్దామని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి మండలాల్లో పర్యటించిన జిల్లా ఎస్ఇ సుదర్శనం విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు ఎస్ఇ సుదర్శనం 132/33కేవీ 33/11కెవి కథలాపూర్ సబ్ స్టేషన్ లను సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న సిరికొండ సబ్ స్టేషన్ పనులను సమీక్షించి త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్ట్ అధికారులకు సూచించారు అనంతరం కోరుట్ల లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మూడు మండలాల విద్యుత్ సిబ్బంది తో విద్యుత్ ప్రమాదాల నివారణ విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు ఎస్ఇ వెంట మెట్ పల్లి డీఇ మధుసూదన్ డిఇ టెక్నికల్ జిల్లా సేఫ్టీ ఆఫీసర్ గంగారాం ఏడీఇ రఘుపతి ఏఏఓ భూమయ్య కోరుట్ల మేడిపల్లి కథలాపూర్ మండలాల ఏఈ లు సబ్ ఇంజనీర్లు ఓ అండ్ ఏం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి.

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాపనులను పరిశీలించిన కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల జూలై 16 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ బుధవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు సూచనలు అందించాలని అధికారులకు సూచించారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ హౌసింగ్ పిడి ప్రసాద్ మల్లాపూర్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి మల్లాపూర్ తహసిల్దార్ రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కాల్వ శ్రీరాంపూర్ బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

పెద్ద పల్లి జిల్లా: జులై,16(వుదయం) ప్రతి నిది:ఈరోజు కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల చివరి ఆయకట్టు వరకు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలి అని నేటి మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపునిచ్చిన నేపథ్యంలో ఉదయం అక్రమ అరెస్ట్ చేసి కల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.రైతులకు నీరు అందించని చేతగాని ప్రభుత్వం,అక్రమ అరెస్టుల తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.మాజీ ఎం పి పి నునేటి సంపత్ యాదవ్,వంగల తిరుపతి రెడ్డి,నిదానపురి దేవయ్య,ఎండి ఇబ్రాహ్మి,నుదాటి కరుణాకర్,గొడుగు మల్లేష్,సర్పంచలు ఆడెపు రాజు,పుపుల నాగార్జునరావు,గోన శ్యామ్,తెగల నాగరాజు,బండ రవీందర్ రెడ్డి,వోడ్నాల శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు నునేటి కుమార్,కుంట శ్రీకాంత్,తాత సాయికిరణ్ యాదవ్,ధర్మల రవి,తాండ్ర అనిల్,చినుముల రాజేష్,దొంతనవేనా సంతోష్,మేర్గవేనా కుమార్ తదితరులు పాల్గొన్నారు

స్వయం సహాయ మార్గాల్లో మహిళా ముందడుగు

పెద్దపల్లి జిల్లా: జూలై 16 (వుదయం) ప్రతినిధి:ఈ సీరియస్‌గా చూస్తే మహిళల ఆర్థిక శక్తీకరణ ఒక వ్యక్తిగత లక్ష్యం మాత్రమే కాకుండా సమాజం మొత్తం అభివృద్ధికి దారి తీసే మార్గం అని స్పష్టమవుతుంది. ఈ దృష్టితోనే పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం రోజున "ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు"ను రాష్ట్ర మంత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సెర్ప్ సీఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ప్రధాన అంశాలు:మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రోత్సాహం. మహిళల పేరుమీదే రేషన్ కార్డులు, ఇళ్ల మంజూరు. వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా చెక్కుల పంపిణీ. అద్దె రవాణా వాహనాల ద్వారా మహిళా సంఘాలకు స్థిర ఆదాయ వనరులు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభించారు. మొదటి నెలలో వచ్చిన ఆదాయం రూ.3,47,340 అని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని, గతంలో ఎన్నడూ ప్రవేశపెట్టని విధంగా లోన్ భీమా, ప్రమాద భీమా లాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 4521 మహిళా సంఘాలకు రూ.4.94 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరయ్యాయని, బ్యాంకుల అనుసంధానంతో 56.50 కోట్ల రూపాయలు, స్త్రీనిధి ద్వారా 11.75 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

జన్నారం, జూలై 16(వుదయం విలేఖరి) రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 45000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఆ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు రాగం తిరుపతి తల్లి రాగం లింగవ్వ గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న రోటిగూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కమిటీ సభ్యుల నుండి విరాళాల రూపంలో సేకరించిన 45,000 రూపాయల నగదు తో పాటు 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులు కు ఎల్లవేళలా అండగా నిలబడుతామన్నారు.ఈ కార్యక్రమంలో సేపూరి గోపాల్, పులిశెట్టి నాగేష్, ఒడ్డెటి రమేష్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో లయన్స్ క్లబ్ ముందంజ

-సామాజిక సేవకులు,జోనల్ చైర్మన్ శ్రీనివాస్ సేవలు వెలకట్టలేనివి

-జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానానికి వాల్ ఫ్యాన్స్ వితరణ

ధర్మపురి జులై 16(వుదయం విలేకరి):లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం 10 వేల విలువైన నాలుగు వాల్(గోడ)ఫాన్స్ ను బహూకరించారు.అనంతరం దేవస్థానం పక్షాన అర్చకులు స్వామివారి శేషవస్త్ర ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవకులు పిన్న శ్రీనివాస్ చేస్తున్న సామాజిక సేవలను అభినందించారు. నిత్యం సమాజ సేవలో భాగస్వామ్యం అవుతూ , ఏ సమయంలో నైనా అన్నా అంటే నేనున్నంటు ఆపన్న హస్తం అందిస్తారని పలువురు లయన్స్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్త ఎదులా పురం మహేందర్, ఆలయ అర్చకులు, సిబ్బంది ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రంగ హరినాథ్, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, సలహాదారు గుని శెట్టి రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, అక్కనపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 47 మందికి నేత్ర శస్త్ర చికిత్స విజయవంతం

ధర్మపురి జులై 16(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ భాస్కర్ మడేకర్ ఐ హాస్పిటల్ రేకుర్తి వారిచే నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి వచ్చిన వారికి మోతే బిందువు గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని మొదటి విడతగా 50 మందిని కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కు తీసుకొని పోగా వారిలో 47 మంది బుధవారం విజయవంతంగా వారి శస్త్ర చికిత్సలు ముగించుకుని ధర్మపురికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ శిబిరంలో పాల్గొన్న పేషెంట్ వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారికి కల్పించిన వసతులు, వైద్యం పై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వొజాల మోహన్ ,భీమనాతి అశోక్, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్, అప్పల రాజలింగం, కొత్తపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

-ఎంఈవో మల్లేశం

బెల్లంపల్లి, జులై16 (వుదయం ప్రతినిధి) మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తాండూరు ఎం ఈ వో మల్లేశం ఉపాధ్యాయులను ఆదేశించారు. బుదవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గంపలపల్లి ప్రాథమిక పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలతో పాటు మధ్యనభోజనం పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల చేత సమాధానాలు రాబట్టారు. రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక అయ్యారని తెలిపారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తగు సూచనలు

రామకృష్ణాపూర్/జూలై 16 (వుదయం ప్రతినిధి): బొక్కలగుట్ట వద్ద గల గాంధారి మైసమ్మ ఆలయంలో ఆదివారం రోజు జరిగే బోనాల జాతర ఏర్పాట్లను సిఐ శశిదర్ రెడ్డి పరిశీలించారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకునేలా అలాగే జాతరకు వాహనాలలో వచ్చేవారు నిర్దేశించిన ప్రదేశాలలో నిలిపేల చూడాలని స్థానిక ఎస్ఐ రాజశేఖర్ కు సిఐ తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంట ఎస్ఐ రాజశేఖర్, క్యాతనపల్లి మున్సిపాలిటి కమిషనర్ రాజు, హెడ్ కానిస్టేబుళ్లు సత్తయ్య, జంగు, ఓంకార్, అఖిల్ ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు సత్తయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

నిజాంసాగర్, జుల్కె 15 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీఓ గంగాధర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవము, ఫిట్టింగ్ ప్లాంటింగ్ అందరు గ్రామపంచాయతీలో త్వరగా పూర్తి చేయాలని, పంచాయతీల పరిధిలో పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రజలు అంటువ్యాదుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"డ్రైనేజీ వాటర్ పొలాల్లోకి... కలుషితమవుతున్న వరి పంట"

జిల్లా గ్రీవెన్స్ లో ఫిర్యాదు

డిఎల్ పిఓ ఆధ్వర్యంలో విచారణ

శాలిగౌరారం, జూలై 16, (వుదయం ప్రతినిధి): తన పొలంలోకి డ్రైనేజీ వాటర్ రావడంతో వరి పంట కలుసితమవుతుందని పొలం పక్కనే ఉన్న ఇండ్లవారికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో శాలిగౌరారం ఎంపీడీవోకి ఫిర్యాదు చేసినాను. అక్కడ నుండి సరైన న్యాయం జరగకపోవడంతో జిల్లా కలెక్టరేటులోని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు గుడ్డేటి శంకర్ తెలిపారు.వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని జాలోని గూడెం గ్రామానికి చెందిన గుడ్డేటి శంకర్ యాదవ్ కి చెందిన వ్యవసాయ పొలంలోకి డ్రైనేజీ వాటర్ రావడంతో వరి పంట కలుషితమై అనేక రోగాలు వస్తున్నాయి. పొలం పక్కనే ఉన్న ఇండ్ల నుండి డ్రైనేజీ వాటర్ రాకుండా కట్టడి చేయాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై విచారణ నిమిత్తం నల్లగొండ డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం రోజు జాలోని గూడెం గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో విచారణ చేశారు. విచారణ అనంతరం డి ఎల్ పి ఓ మాట్లాడుతూ... శంకర్ యాదవ్ పొలంలోకి డ్రైనేజీ వాటర్ కావాలని వదులుతున్న వారికి నోటీసులు పంపమని, అదేవిధంగా పొలంలోకి పోకుండా అడ్డుగా వేసిన కడీలను తీయించమని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వాణి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

భద్రాద్రి కొత్తగూడెం జూలై 16 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం లో భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం 117 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చుంచుపల్లి డిటి వినాయశీల కొత్తగూడెం డిటి అంజాద్ లు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ బుధవారం జరిగిన బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతులకు సుజాతనగర్ చుంచుపల్లి మండల సంబంధించి బిఎల్వోలు 50 మందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది కొత్తగూడెం నియోజకవర్గంల లో ఉన్న బిఎల్ఓ లకు నాలుగు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈరోజు చుంచుపల్లి సుజాతనగర్ మండలాల బి ఎల్ ఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి 100 పర్సెంట్ ప్యూరిఫై చేసి స్వచ్ఛమైన ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని ఈరోజు బిఎల్ఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చుంచుపల్లి డిటి వినాయశీల కొత్తగూడెం డిటి అంజాద్ పాషా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు మొబైల్ ఫోన్ ఎంతో ప్రమాదకరం

-పాఠశాల కరస్పాండెంట్ నరేష్.

-ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్.

నాగర్ కర్నూల్ జూలై 16(వుదయం ప్రతినిధి) పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడడం ఎంతో ప్రమాదకరమని గీతాంజలి ప్రాథమిక పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ అన్నారు. పాఠశాలలో బుధవారం విద్యార్థిని విద్యార్థులచే డాక్టర్ రోగి అనే అంశం మీద నాటక ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఫోన్ చూడడం వల్ల కళ్ళు పోయినట్లు ప్రదర్శించారు చిన్న పిల్లలు ఫోన్ తో జరిగే నష్టాల గురించి వివరించారు ఈ సందర్భంగా పిల్లలు చదువు పట్ల శ్రద్ధ వహించాలని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ విద్యార్థిని.విద్యార్థులకు సూచించారు. కొంతమంది విద్యార్థిని విద్యార్థులు ఇంటిదగ్గర సెల్ఫోన్ ఇస్తేనే భోజనం చేస్తామని మొరపెట్టుకుంటున్నారని ఇట్టి విషయం తమ దృష్టికి రావడంతో నాటక ప్రదర్శన చేసి విద్యార్థులకు అవగాహన కల్పించి ఫోన్ తో జరిగిన నష్టాలను వివరించి ఫోన్ తీసుకోకూడదు అని ప్రతిజ్ఞ చేయించారు అన్నం తినేటప్పుడు ఫోన్ అన్నం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులు తోటి విద్యార్థులకు కూడా ఫోన్ చూడడం వల్ల జరిగిన నష్టాలు వివరించాలని కరస్పాండెంట్ నరేష్ చూపించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ తమ పిల్లల ముందు సెల్ఫోన్ ద్వారా కాలక్షేపం చేయవద్దని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు వెంటనే చెల్లించాలి

-ఎంపిడిఓ కు వినతిపత్రం

-జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్

ధర్మపురి జులై 16(వుదయం విలేకరి) :జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారి దుర్భర జీవితం అనుభవిస్తున్న మని వెంటనే ప్రభుత్వం జీతాలు చెల్లించాలని బుధవారం ఎంపిడిఓ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం .రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే జీతాలతోనే పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు తదితర వాటికీ ఉపయోగించుకునే వారమని 3నెలలుగా జీతాలు రాకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదురకొంటున్నామని బుధవారం ధర్మపురి మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం అధ్యక్షుడు సంపేట మల్లేశం జిల్లా ఉపాధ్యక్షు లు గోనపెల్లి మహేష్ తెలిపారు.అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి వారం ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహిస్తుండ గా బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు జీతాలు చెల్లించడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశాన్ని బహిష్కరించామని మల్లేష్ తెలిపారు.అదే విధంగా జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీఓ పత్తి రవీందర్ గారు కి ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సంపేట మల్లేశం, గోనపెల్లి మహేష్,రాజేశం, తిరుపతి, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్ ,సంతోష్ పాల్గొన్నారు

ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ

ఆర్థిక వనరులతో ఫ్లైఓవర్ నిర్మాణంలో ఆలస్యం

తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ లోని ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వణరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని.. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామన్నారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీనిచ్చారు.